మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

సోమవారం 22 జనవరి 2024 పేజీలు 8

# రుద్ర యాగంలో

## పాల్గొన్న ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి





**నవాబ్‌పేట న్యూస్ :** నవాబ్‌పేట మండలం పరిధిలోని కొల్లూరు గ్రామంలో చింతలపురి చిన్మయ సామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రుద్ర యాగం లో ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆద్యాత్మిక భావనే మానసిక ప్రశాంతత చేకూరుతుంది అని అన్నారు. చిన్మయసామి మఠం వారు ఏర్పాటు చేసిన కార్యక్రమం చాలా అభినందనీయం అని అన్నారు. భక్తిపారవశం లో ప్రజలకు చిన్మయ సామి సేవలు అందించడం ద్వారా నేడు గుర్తింపు తెచ్చుకున్నారు అని తెలిపారు. గత మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న భక్తులు నిర్వాహకులను అభినందించారు. చింతలపురి చిన్మయ సామి మఠం నిర్వాహకులకు ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు లక్షా పదహారు వేల రూపాయలు ధానం చేసారు. ఈ సందర్భంగా మఠం నిర్వాహ కుల ఆధ్వర్యంలో 216 దంపతులతో రుద్ర యాగం నిర్వహించారు. పూజారులు వేదమంత్రాలతో భక్తుల కోసం సకల సౌభాగ్యాలు కలుగాలని ముక్కోటి దేవతల ను పూజించారు. చిన్నారులు భరత నాట్యం చేస్తూ ప్రజలను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవిందర్ రెడ్డి మండల బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడేమోని నర్సింహులు వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి నాగిరెడ్డి సర్పంచ్ గోపాల్ గౌడ్ చందర్ నాయక్ రఘు గుప్త ఉప సర్పంచ్ నర్సింహా చారి శ్రీనివాస్ తులసి రాం నాయక్ వెంకటేష్ గౌడ్ ఖాజా మైనోద్దీన్ నర్సింహులు లక్ష్మి నరసింహా రాజు గండు చెన్నయ్య మఠం నిర్వాహకులు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండలంలోని ఆదివారం నాడు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా పురస్కరించు కొని దేవరకద్ర మండల చౌదర్పల్లి హజాలాపురం తదితర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారులు సిబ్బందిలు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ముందస్తు ఎలక్షన్లో సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా బిఎల్వోలు. ప్రతి ఓటర్ నమోదు లిస్టు అన్ని కరెక్ట్ గా చూసుకోవాలని ఏరియా వైజుగా ఎవరైనా డెత్ ఐనవలు ఉంటే వెంటనే డిలీట్ చేసి సరైన ఓటర్ లిస్ట్ క్రమబద్ధ పరంగా పెట్టుకోవాలని. బిఎల్ ఓలకు అధికారులకు వారు సూచించారు.

# తపాల బిళ్ళల్లో రామాయణం

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** అయోధ్యలో శ్రీరామ జన్మభూమిలో నిర్మితమైన భవ్య మందిరంలో నేడు బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కమలాకర్ శ్యాం ప్రసాద్ రావు రామాయణనికి సంబంధించిన రకరకాల భారతీయ పోస్టల్ స్టాంపులను సేకరించి తన ప్రత్యేకతలను చాటుకున్నాడు. దేశం అంతా పలువురు భక్తులు, సాధారణ వ్యక్తులు, రామాయణానికి సంబంధించిన అంశాలను, అయోధ్య రామ మందిర నిర్మాణాలను, ఆకృతులను తయారుచేసి, తమ ప్రత్యేకతలను చాటుకుంటుండగా... కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకుడు కమలాకర్ శ్యాంప్రసాదరావు పోస్టల్ స్టాంపులను సేకరించి, ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారు. మన భారతీయ సంస్కృతికి మూలకందమైన రామాయణం. సత్యధర్మాలను తన జీవితం ద్వారా ఆచరించిన శ్రీరాముడి జీవిత విశేషాలు, ఆయన చరితను రాసిన రచయితలు తదితర స్టాంపులను శ్యాం ప్రసాద్ రావు సేకరించారు. స్టాంపుల వివరాలు భారతీయ తపాలా శాఖ 1970 అక్టోబర్ 14న మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి సీతారామ లక్ష్మణులతో కూడిన తపాల బిల్లును విడుదల చేసింది.

మిగతా 2లో



## నిరుపేద కుటుంబానికి ? 5000/- ఆర్థిక సాయం అందజేత

### జికెఆర్ ఫౌండేషన్ కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రైతుబిడ్డ వడ్డే చిన్న రాజు గత కొంతకాలంగా నా అనేవారు ఎవరూ లేకుండా ఒంటరిగా అనారోగ్యంతో బాధపడుతూ, నిన్న రాత్రి మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు కోయిల్ సాగర్ చందు గౌడ్ .జికే అర్. ఫౌండేషన్ చైర్మన్ దృష్టికి తీసుకురాగానే తక్షణమే బాధిత కుటుంబం దగ్గరకు చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి మట్టి ఖర్చుల నిమిత్తము తక్షణ సహాయంగా? 5000/- రూపాయలను ఆర్థిక సాయం అందజేసి మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని మరియు దేవరకద్ర గౌరవ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి గారు అండగా ఉంటారని జి కే ఆర్ ఫౌండేషన్ కొన రాజశేఖర్ తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పాశం రఘు, కాటికె అబ్దుల్, పాశం నాగన్న, ఎండి కాజా, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## సహచరుడికి సహకారంఆపదలో ఆపన్న హస్తం



**నవాబు పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోమాల్ గ్రామ సర్పంచ్ కొండనోళ్ల క్రిష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో ఓ ప్రయివేట్ ఆసుపత్రిల్లో శస్త్ర చికిత్స చేశారు.విషయం తెలిసిన నవాబు పేట్ మండల తోటి సర్పంచ్ లు అందరూ కలిసి క్రిష్ణయ్య కి ఆర్థిక సహాయంగా ?50.000. యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం కలిగించారు.

## కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించిన ధుశ్యంత్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట మండలం గురుకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాసుల రామాంజనేయులు దశదిన కార్యక్రమంలో మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పుట్టు చీర పుట్టు పంచ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

### – కౌకుంట్ల మండల సర్పంచ్

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్ అరుణ దంపతుల కుమార్తె లహరి కుమారుడు చరణ్ తేజ పుట్టు చీర పుట్టు పంచ మహోత్సవములో పాల్గొని ,చిన్నారులను ఆశీర్వదించిన , కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు మరియుకిషన్ రావు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురివుతున్న చాకిరేవు

### కబ్జా కాకుండా చూడాలని కొత్తకుంటపల్లి గ్రామస్తులు డిమాండ్






**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఫలితంగా ఎకరాలకు ఎకరాల ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నాయి. పేదలకు ఒక సెంటు స్థలం ఇచ్చేందుకు సవాలక్ష నిబంధనలు ఎదురవుతాయి. మరి ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ, పోరంబోకు భూములు ఆక్రమణలకు గురవుతున్నా సంబంధింత రెవిన్యూ అధికారులు నోరు మెదపడం లేదు. భూముల కబ్జా రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామ శివారులో గతంలోనే ఎకర చాకిరేవు,కాల్ వెట్ సహా నిర్మించబడింది. అక్కడ కొన్ని ఏండ్ల నుంచి చాకలి వాళ్ళు బట్టలు తీసికెళ్ళి ఉతికి జీవనం సాగిస్తున్నారు. వర్షాకాలంలో వానలు వచ్చినప్పుడు చాకిరేవు పొంగిపోర్లేది. పశువులు దాహం తీర్చుకోవడానికి చాలా ఉపయోగపడుతుంది. అలాంటి చాకిరేవు నేడు కబ్జాకు గురైతుంది. చాకిరేవులో ధోబి గాట్లు నిర్మించి బోరు వేయాలని ఆలోచనతో సర్పంచ్, గ్రామస్తులతో మాట్లాడడం జరిగింది.వర్షాలు కురుస్తే చాకిరేవు నిండిపోతుంది. అంతేకాకుండా పైన చింతల్ చెరువు పూర్తిగా నిండుతే చాకిరేవు ఎండిపోకుండా ఉంటుంది. చాకిరేవు గట్టు సమీపంలోని పొలానికి చెందిన రైతు చాకిరేవును పూర్తిగా చదును చేసి,తన బోరు ద్వారా అందులోకి నీళ్ళు వదిలి వరి నాటేందుకు సన్నదం మౌవుతున్నాడు. రాను రాను ఇదే విధంగా వదిలేస్తే కబ్జాకు గురి అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రెవిన్యూ అధికారులు స్పందించి చాకిరేవును కబ్జాకు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తపాల బిళ్ళల్లో రామాయణం




(మొదటిపేజీ తరువాయి)










1975 మే 24న విడుదలైన తపాలబిల్లలో గోస్వామి తులసీదాస్ రాసిన రామచరిత్ మానస్ కావ్యం లోని పంక్తులను ప్రచురించారు. 2009 జూలై 27న విడుదల చేసిన రామ రావణ యుద్ధం చిత్రం జయదేవుని గీతాగోవిందంలోని శ్లోకంతో కూడిన తపాల బిల్లను విడుదల చేశారు. 2017 సెప్టెంబర్ 22న రామాయన్ పేరుతో 11 తపాలా బిళ్ళల మినియోచర్ సీట్ తపాలా శాఖ విడుదల చేసింది. ఇందులో రామాయణం సంబంధించిన ముఖ్య ఘటాలు చిత్రాలతో కూడిన అద్భుతమైన తపాల బిళ్ళలు ఉన్నయి. రామాయణాన్ని రాసిన వాల్మీకి, మొల్ల, ఇటీవల అయోధ్య చిత్రంతో రుపొందించిన స్టాంపును సైతం, కమలాకర్ శ్యాంప్రసాదరావు సేకరించారు. ఒక మనిషి మనిషిగా మార్చేదే రామాయణం ఒక మనిషి మనిషిగా ఎట్లా మారుతాడో తెలిపేదే రామాయణం. శ్రీరాముని ఆదర్శాలు మనో మాలిన్యాలను తొలగించి మన జీవితాలను సంస్కరిస్తాయి. ప్రేరణను కలిగిస్తాయి. అలాగే రామాయణం చిత్రాలతో కూడిన తపాల బిళ్ళలు సైతం స్ఫూర్తినిస్తాయి. తపాలా బిళ్ళలు, నాణెములు, సేకరించడం విద్యార్థులకు పాఠ్యాంశ బోధనలో, బోధనోప కారణాలుగా ఉపయోగించుకోవడం ఆనందంగా ఉంది.

# లెనిన్ ఆశయాలు నెరవేర్చాలి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు లెనిన్ శత వర్ధంతి సభ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు జి రాజు మరియు మండల కార్యదర్శి బి.నరసింహ పాల్గొని మాట్లాడుతూ లెనిన్ రష్యా దేశస్తుడని ఆయన సమ సమాజ నిర్మాణం కొరకు ఎంతో కృషి చేశారని,సోశలిస్ట్ నిర్మాణం కొరకు ఎంతో పోరాటం చేశారని కార్మికులకు హక్కులుండాలని,వెట్టి చాకిరీ విముక్తి కోసం పాటు పడ్డారని వారు అన్నారు.లెనిన్ 1924వ సంవత్సరం జనవరి 21న మరణించారని ఇప్పటికీ వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నేటికీ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి దారీ వ్యవస్థలో ప్రజలు మగ్గుతున్నారని ఆయన ఆశయాలు నెరవేర్చాలని అందరూ సమాన గౌరవంతో జీవించాలని,అన్నారు.భారత దేశంలో ఇప్పటికీ కుల,మత వ్యత్యసాలతో ప్రభుత్వాలు ప్రజలను విడగొట్టి పాలిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు కె.నాగరాజు,నాయకులు ఆశన్న, సిద్ధయ్య, ఏలీయా,మాలిక్ బాషా,ఆటో డ్రైవర్లు నరసింహ,వెంకటేష్,కుమార్,గూడెం రాముడు,రవి,రాముడు,రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర పుట్టు పంచ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కౌకుంట్ల మండల నాయకులు





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్ అరుణ దంపతుల కుమార్తె లహరి కుమారుడు చరణ్ తేజ పుట్టు చీర పుట్టు పంచ మహోత్సవములో పాల్గొని ,చిన్నారులను ఆశీర్వదించిన ప్రముఖ సామాజికవేత షేక్ అబ్దుల్ జాంగిర్, పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, రాజోలి సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, కౌకుంట్ల పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణ గోపాల్, మాజీ ఉప సర్పంచ్ నీలి ఆంజనేయులు, కారోబార్ రాజు , తుమ్మల కిరణ్ కుమార్ రెడ్డి, తుమ్మల కిషోర్ రెడ్డి, వై శివకుమార్, కోట్ల రవి, అజీమ్, నర్సింలు, నందు గౌడ్, కిషోర్ గౌడ్, శేఖర్ రెడ్డి, నజీర్ ,నజీర్ ,తాహిర్, డాక్టర్ జమీల్, పోలీస్ వీరేష్, గొల్ల వెంకటన్న, కూర్వా రవి ,మధు, మీటర్లు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా మల్లు రవి నియామకం పట్ల హర్షం

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లురవిని నియమించ డం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య మా ట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహా దారులను నియమిం చిందనీ, ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీచేసిందని పేర్కొన్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ మల్లు రవి ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహారిస్తారని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇది మంచి శుభవార్త అని తెలిపారు. కష్టపడ్డ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## డాక్టర్ మల్లురవిని సన్మానించిన జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా నియామకమైన డాక్టర్ మల్లు రవిని ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లురవి కి శుభాకాంక్షలు తెలుపుతూ , శాలువాతో సన్మానం చేశారు. ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నేతగా పేరొందిన మల్లు రవికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా నియామకం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

### ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడు

### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం బిజెపి నాయకులు "స్వచ్ఛ తీర్థ్" కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి మాట్లాడుతూ ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడని అన్నారు తండ్రి మాటలు జవదాటని తనయుడిగా సోదరులను అభిమానించిన అన్నగా భార్య దూరమైన నిరంతరం ఆమె కోసం పరితపించే భర్త శ్రీరాములవారని వారన్నారు.

### రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు




**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈనెల 20న మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో జూనియర్స్ టెన్నికాయిట్ జిల్లా స్థాయి ఎంపికలను బాలబాలికలకు నిర్వహించి, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని రాష్ట్రస్థాయి టెన్నికైట్ క్రీడలకు ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలురు ..కే. సాయికుమార్, కే. శివకుమార్ కర్ని బి. వినయ్, నవీన్ సాయి జ్యోతి స్కూల్, కె పవన్ కుమార్ గుండుమల్ బాలికలు దస్తమ్మ గుండుమల్ హారిక, ఎం. స్వప్న సాయి జ్యోతి స్కూల్ డి. కావేరి, బి. శ్వేత నర్వ బాలికలగురుకుల ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు ఎంపికైన బాలబాలికలు ఈనెల 21 నుండి 22 వరకు హైదరాబాద్ కాచిగూడ లో జరుగు క్రీడలలో పాల్గొంటారని బి. దీప తెలిపారు. ఈ క్రీడా ఎంపికల బహుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, జిల్లా కార్యదర్శి బి. దీప ,సత్య ఆంజనేయులు, పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, గోపాల్ రెడ్డి పిఈటిలు ఎస్. రమేష్ కుమార్, ఎన్. రాఘవేందర్, కె .రాకేష్, సాదిక్, సుజిత, భాగ్యలక్ష్మి, పాల్గొని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలబాలికలకు మెడల్స్ ను అందజేశారు.

## ట్రస్మా సర్వసభ్య సమావేశం



**- ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి- పిపి బెక్కం జనార్ధన్**
**- యాజమాన్యాలు కలిసికట్టుగా పనిచేయాలి -ట్రస్మా అధ్యక్షుడు ప్రభాకర్**

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** ఆదివారం శ్రీకృష్ణ కన్వెన్షన్ హాల్లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రైవేటు పాఠశాలల లీగల్ అడ్వైజర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్, అడ్వకేట్ లక్ష్మీకాంతరావు హాజరయ్యారు. బెక్కం జనార్దన్ మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి పాఠశాల ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని అన్నారు.న్యాయవాది లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ,ప్రైవేటు పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులు మరియు యాజమాన్యాలు లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుంటే భవిష్యత్తు బంగారంమయంగా ఉంటుందని సలహా ఇచ్చారు. ట్రస్మా అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా సహకారం అందించాలని అన్నారు. ట్రస్మా పట్టణ అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు సమస్యలు, కష్టాలు, ఒడిదుడుకులు రావడం సహజం వాటిని అధిగమిస్తూ ముందుకు సాగాలి అన్నారు. ట్రస్మకోశాధికారి రూప దేవి మాట్లాడుతూ, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రైవేటు పాఠశాలలపై నమ్మకం కుదిరి0చి విద్యార్థులకు మంచి ఉజ్వల భవిష్యత్తును అందించడం తమ బాధ్యత అన్నారు. కార్యక్రమంలో జిల్లా కేంద్రము మరియు మండల కేంద్రాలనుండి పలు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు,ప్రిన్సిపాల్స్ హాజరై భవిష్యత్తు ప్రణాళిక గురించి మరియు పాఠశాల అభివృద్ధికి తాము చేయవలసిన విధివిధానాల గురించి చర్చించుకున్నారు. కార్యక్రమంలో పిపి బిక్కం జనార్ధన్,న్యాయవాది లక్ష్మీకాంతరావు, మరియు ట్రస్మా సభ్యులకు పాఠశాలల యాజమాన్యాలకు శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా మరియు ఆదిత్య పాఠశాల కోచింగ్ సెంటర్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిపి బెక్కం జనార్ధన్, న్యాయవాది లక్ష్మీకాంత్ రావు ,ట్రస్మా అధ్యక్షుడు నందెల్లి ప్రభాకర్ ,పట్టణ అధ్యక్షులు మాధవి, కోశాధికారి రూపా దేవి, అత్తర్ బేగం ,భాను, రామచందర్ జి ,గోవర్ధన్ ,మల్లికార్జున్ ,రవికుమార్,ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టను తిలకిద్దాం

**- ఆ రాముడి కృపకు పాత్రులమవుదాం**

**- విశ్వహిందు పరిష్యత్ మండల అధ్యక్షులు వాసరాము**



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** యావత్ ప్రపంచం ఎదురుచూస్తున్న శుభగడియ వచ్చేసిందని, అయోధ్య లో మర్యాద పురుషోత్తముడైన బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమము ప్రధాన మంత్రి నరేంద్ర మోది చేతుల మీదుగ జరుగుతుందని విశ్వహిందు పరిష్యత్ రాజాపూర్ మండల అధ్యక్షులు వాస రాము పేర్కొన్నారు. గత 500 సంవత్సరాల నిరంతర పోరాటం లక్షలాది మంది హిందు వీరుల త్యాగ ఫలితంగ 4 దశాబ్దాల విశ్వహిందు పరిషత్ కరసేవకుల బలిదాన ఫలితంగ నేడు అయోధ్యలో ఈ కార్యక్రమమును అత్యంత శాంతియుతంగ జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగ దేశమంతట ఒక దీపావళి పండుగలా జరుపుకోవాలి ఉదయం 10 గంటలకే అందరు సమీప దేవాలయానికి చేరుకొని హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామ భజనల అనంతరము అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమము వీక్షించిన తదుపరి తీర్ధప్రసాదాలు స్వీకరించి ఆ దేవాలయము ఎదుటనే టపాసులు కాల్చి మన ఆనందాని వ్యక్త పరుచుకోవాలన్నారు. ప్రతి ఇంటిపై భగత్ ధ్వజం ఎగురవేయాలి. అన్ని దేవాలయాలను శుభ్రపరిచి అన్నప్రసాదాలు స్వీకరించాలని, మన ఇంటిని చక్కటి మామిడి తోరణాలతో అలంకరించి ఇంటి ముందు గోమయ కళాపిచల్లి రంగవల్లులతో అలంకరించాలని ఆయన తెలిపారు. సాయంత్రం ఇంటి ముందు 5 దీపాలను వేలిగించుకోవాలని, ఇట్టి కార్యక్రమాన్ని అందరు ఒక సామాజిక పండుగగా జరుపుకోవాలని విశ్వహిందు పరిష్యత్ రాజాపూర్ మండల అధ్యక్షులు వాస రాము పేర్కొన్నారు.

## మైసమ్మ దేవాలయ భక్తులకు ఎక్కువ ధరల ఇక్కట్లు

### నిషేధిత మద్యం ఎక్కువ ధరకు అమ్మకం.



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయానికి వెళ్ళే భక్తులకు అక్కడ వ్యాపారులు కొబ్బరి కాయలు, దండలు,పూజ సామాగ్రిని ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు అని ఆ గ్రామ నాయకులు తానెం రాజు మీడియా దృష్టికి తీసుకొచ్చారు.ఆలయ కమిటీ నిర్వహించిన కొబ్బరి కాయలు 25 రూపాయల చొప్పున అమ్మాలని నిర్ణయం తీసుకున్నారు.కానీ రెండు కొనాలి అని హుకుం జారీ చేసి ఒక్కో కొబ్బరి కాయ 30 రూపాయల చొప్పున అమ్ముతున్నారు అని అన్నారు.పూజ సామాగ్రిని ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు అని అన్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది అని అంటున్నారు.సంబందించిన పై అధికారులు స్పందించకపోతే ఆందోళనకు దిగుతానని హెచ్చరించారు.ఇదిలా ఉండగా ఆలయ ఆవరణలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతోంది ఒక సీసాకు 40-50 రూపాయల వరకు ఎక్కువగా అమ్మకాలు కొనసాగుతున్న విషయం ఆలయ చైర్మన్ కార్యనిర్వహణాధికారి సభ్యులు చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని తెలిపారు.మద్యం నిషేధం విధించింది ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తానెం రాజు డిమాండ్ చేశారు.

## బీసీలను విస్మరిస్తే బీసీల సత్తా ఏంటో చూపిస్తాం....

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్....**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల ధమాకా ప్రకారం ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని, బీసీలను విస్మరిస్తే బీసీల సత్తా ఏంటో చూపిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలను టిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా విస్మరించినందుకే బీసీలంతా టిఆర్ఎస్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓట్లు వేశారని ఈ సత్యాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రహిస్తే మంచిదని ఆయన అన్నారు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ని ఇటీవల ఢిల్లీలో కలవడం జరిగిందన్నారు, కాంగ్రెస్ పార్టీ యొక్క నినాదమే సామాజిక న్యాయమని, సామాజిక న్యాయం ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు, సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో 12 మందికి అవకాశం కల్పిస్తే ఇందులో బీసీలకు కేవలం ఇద్దరికీ అవకాశం కల్పించారని, అదేవిధంగా రాష్ట్ర హైకోర్టులో అడ్వకేట్ జనరల్ గా అడిషనల్ అడ్వకేట్ జనరల్ గా, అదేవిధంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో, ఇతర ప్రభుత్వ శాఖల కీలక శాఖల అధికారుల పోస్టింగులో బీసీలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదాతో నియమించిన ప్రభుత్వ నలుగురి సలహాదారుల్లో ఒక్కరు బీసీలు లేకపోవడం చాలా అన్యాయమన్నారు, ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేటువంటి అర్హత బీసీలకు లేదా అని ఆయన ప్రశ్నించారు. గత కెసిఆర్ పాలన లాగానే కొనసాగిస్తామంటే అది అంతిమంగా కాంగ్రెస్ కే రాజకీయంగా నష్టం జరుగుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఒక హక్కుగా దక్కాలని ఆయన డిమాండ్ చేశారు, లేని పక్షంలో బీసీలు రాజకీయంగా సంఘటితమై మరొక సామాజిక న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు, ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## రేషన్ బియ్యం పట్టివేత




**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన వడ్డే పాండు ఇంట్లో 24 సంచుల రేషన్ బియ్యం ఉన్నట్లు సమాచారం తెలియడంతో శాంతినగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజా వర్ధన్ రెడ్డి ఆదివారం తెల్లవారుజామున అక్కడికి చేరుకుని రేషన్ బియ్యాన్ని గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు వడ్డే పాండు బోయ వీరబాబు ఇద్దరు కూలీలపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## లెనిన్ కు ఘన నివాళులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** కమ్యూనిస్ట్ పితామహుడు లెనిన్ 100వ వర్ధంతిని పురస్కరించుకొని జడ్చర్ల సిఐటియు కార్యాలయం వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్య య్య మాట్లాడుతూ నిజమైన ప్రజాస్వామ్యం అంటే అంతరాలు లేని సమాజ నిర్మాణమని, అందుకోసం లెనిన్ చేసిన కృషి ఎంతో ఉన్నతమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భాగీ కృష్ణయ్య యాదవ్, ఇర్ఫాన్, బొందయ్య, సత్యం, రాజు, శ్రీనివాస్, నజీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన జంగా చారి అనే వ్యక్తి గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు జంగా చారి నివాసానికి చేరుకొని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరు పేదలకు మిత్ర ఫౌండేషన్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి జై శ్రీరామ ముద్ర




**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడులో ఆదివారం ప్రతి హిందువుల ఇంటింటికి తిరిగి జైశ్రీరామ్ అనే ముద్ర వేసి అయోధ్యలో బలరాముని ప్రత్యేక పూజలు ఉన్నందున మన గ్రామంలో రాముల వారి దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు ఉంటాయని శివ వీరాంజనేయ భజన భక్త బృందం యువకులు తెలిపారు.

# ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- ఎన్టీఆర్ మిని స్టేడియం అభివృద్ధికి కృషి - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ









**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని అన్ని రంగాలతో అభివృద్ధి చేస్తామని అచ్చంపేట నుండి రాష్ట్ర , జాతీయస్థాయిలో క్రీడాకారులు ఎంపిక కావడానికి ఈ స్టేడియం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ఈ ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి జట్టు యొక్క క్రీడాకారులు ఆటలో భాగస్వాములై టోర్నమెంట్లు విజయవంతం చేయాలని కోరారు మిని స్టేడియం అభివృద్ధికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టోర్నమెంటు నిర్వహణకు కృషి చేస్తున్న మేనేజ్మెంట్ వాళ్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, కపిలవాయి చంద్రమోహన్. వై శ్రీనివాసులు. కటకం రఘురాం. కౌన్సిలర్లు గార్లపాటి సుదర్శన్ .గౌరీ శంకర్. బాబా. వెంకటేష్ .డా. యశ్వంత్ ఇతర సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ. ఎన్ఎస్ యు ఐ , క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ను ఎత్తివేయాలి - టీఎస్ యుటిఎఫ్

గురుకుల ఉపాధ్యాయులపై సస్పెన్షన్ మరియు టర్మినేషన్ ను ఎత్తివేయాలని, అని మేనేజ్మెంట్ల కు సంబంధించిన గురుకులాలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని తెలంగాణ అల్ప సంఖ్యాక వర్గాల గురుకులాల సంస్థ( టీఎంఆర్ఈఐఎస్ ) వింగ్ ( టీఎస్ యుటిఎఫ్ అనుబంధం)రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రాంబాబు, ఎం. మహేష్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ మైనారిటీ గురుకుల ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయుల సమావేశం స్థానిక జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాలు చదుకునే అన్ని రకాల మేనేజ్మెంట్ గురుకులాల్లో సమస్యలు ఒకే రకంగా ఉన్నాయని అందుకే అన్ని గురుకులాలను ఒకే గొడుగు క్రిందికి తీసుకువచ్చి ఒకే డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె. రవికుమార్,,ఎస్. రవిప్రసాద్ గౌడ్ లు మాట్లాడుతూ గురుకులాల్లో సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం భరోసాను ఇవ్వాలన్నారు.ఉపాధ్యాయులకు పనివత్తిడి తగ్గించి విద్యార్థులు మానసికంగా ధృడంగా ఉండేటట్లు ప్రతి పాఠశాల లో ఒక సైకియార్టిస్ట్ ను నియమించాలన్నారు. మహబూబ్ నగర్ బాలుర మైనారిటీ పాఠశాల - 2 లో విద్యార్థి మరణానికి ఉపాధ్యాయులను బలి చేయడం తగదని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేదంటే అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు ఎన్. వెంకటేష్, నర్సింహా, కె. శైలజ, బి. లింగస్వామి,శ్రీధర్,సుమిత్ర, పద్మ, ఎన్. శంకర్, రాజేష్ గురుకులాల పాఠశాల రాష్ట్ర అధ్యక్షులు సృజన పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక అనంతరం ట్రెమీస్ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ట్రేమిస్ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా జవెద్, ఉపాధ్యక్షులుగా పద్మ,ఎన్ శంకర్,రాజేష్ యాదవ్,కోశాధికారి గా సుమిత్ర, కార్యదర్శులుగా ఫరూక్ అలీ, శేఖర్, బాలశంకర్, రమేష్, నాగవేణి, జ్యోతి, నవీన్ కుమార్, చంద్రకళ, పార్వతి, బిల్కిస్ ఫాతిమా తో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా...

- అనునిత్యం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా...
- ఈ ప్రాంత అభివృద్దే నా లక్ష్యం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయిత ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చాక గత టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి కావడం ఈ ప్రాంతానికి శుభ పరిణామన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆశాదీప్ రెడ్డి కోరారు, తన తండ్రి కాయితి ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థకంగా తాండ్ర గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు, నియోజవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, అనునిత్యం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందు వరుసలో ఉండి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు, పేద ప్రజల బ్రతుకులు మార్చేందుకే రాజకీయాల్లోకి అడుగులు పెట్టానని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, తన లక్ష్యం ఈ ప్రాంత అభివృద్దేనని, అన్ని రంగాల్లో ఈ ప్రాంతం అభివృద్ధి చెందినప్పుడే ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, పేదల బ్రతుకులు మారే సమయం ఆసన్నమైందన్నారు, గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృదద్దే కనిపిస్తుందన్నారు, నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలు అమలు చేసి ప్రజలకు ఊరట నిచ్చిందన్నారు, వంద రోజుల్లోనే మిగిలిన గ్యారంటీలు పూర్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా తన వంతుగా కృషి చేస్తానన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాదీప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ప్రత్యేక ఓటరు నమోదును పరిశీలించిన తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



టేకుల్‌కోడ్‌లో ఓటరు నమోదు పత్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 21): 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొడంగల్ మున్సిపాలిటితో పాటు వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొడంగల్ మండలంలోని చిట్లపల్లిలో 247, 248, అన్నారంలో 249, 250, నాగారంలో 251, రుద్రారంలో 229, 230, 231, 232, 233, టేకుల్‌కోడ్‌లో 252, 253, అంగడిరైచూర్‌లో 254, 255, 256, 257, 258, కొడంగల్ మున్సిపల్‌లో 237, 238, 239, 240, 243, 244 పోలింగ్ కేంద్రాలను రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటరు జాబితాలో చేరేందుకు సమర్పిస్తున్న పత్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఓటు ప్రాధాన్యతపై పలువురికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్‌లు, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంఎంసి నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 21); మీర్ పేట్ మునిసిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన నిర్మాణ కార్యాలయాన్ని నెల రోజుల్లో పూర్తి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలిస్తూ కాంట్రాక్టులాకు ఆదేశించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... రెండు కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన కార్పొరేషన్ భవన నిర్మాణ పనులను ఆదివారం తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం సకల సౌకర్యాలు కల్పించి,అందుబాటులో ఉండాలని కార్యాలయ నూతన భవనానికి శ్రీకారం చుట్టినట్లు అమే తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ ,బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి,మాజీ అధ్యక్షురాలు లావణ్య,కార్పొరేటర్లు,అధికారులు ఉన్నారు.

# రాష్ట్రం అంధకారంలో ఉండాలా : కప్పాటి పాండు రంగారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 21): మాజీ మంత్రి కెటిఆర్ చేసిన కామెంట్‌తో రాష్ట్రం అంధకారంలో ఉండాలనుకుంటాన్నారానాని మాజీ రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ...పదేళ్ల రాష్ట్రాన్ని పాలించి విద్యుత్ రంగాన్ని వేల కోట్లు అప్పుల్లో ముంచారని విమర్శించారు.జనవరి కరెంటు బిల్లులు ఎవరు కట్టవద్దు అంటున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కంగ్ ప్రజిడెంట్ కెటిఆర్ అనడం తన ద్వేష స్వభావం, అవివేకాన్ని తెలియజేస్తుంది అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.ఆరు గ్యారంటీ పథకాలు ఆమిలలో భాగంగా రెండువందల యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుంది అని హామీ పట్ల తెలంగాణ ప్రజలకు ఎలాంటి సందేహం అవసరం లేదు అని అన్నారు. కేటిఆర్ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో వేల కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలును చేసి విద్యుత్ సంస్థలను అప్పుల్లోకి నెట్టి వందల కోట్లు దిగమింగి ఈ రోజు ప్రజలను అవివేకులగా భావించి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్న బిఆర్ఎస్ నాయకులకు కర్రు కాల్చి వాతపెట్టడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అదికారం లో వున్నప్పుడు ఉచిత ఎరువులు,నిరుద్యోగ భృతి, దళితబంధు,బిసి బందు,ఇంటికో ఉద్యోగం,దళితులకు మూడు ఎకురాల భుమి లాంటి అనేక హామీలు ఇచ్చి నెర్చవేర్చక పోగ అధికారంలోకి వచ్చి రెండుమాసాలు కూడా కాని రెండు హామీలు నెరవేర్చి మిగతా హామీలు నెరవేర్చే దిశగా ప్రణాళికను సిద్ధం చేస్తువుంటే ప్రజాపాలనపై ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న ఆదరణను చూసి వోర్చుకోలేక బిఆర్ఎస్ నాయకులు కేటిఆర్ ప్రజలని రెచ్చగొట్టాలని చూస్తున్నారనిప్రజలు బిఆర్ఎస్ చేసే సత్యదూరమైన నిందనలని నమ్మరని పాండురంగా రెడ్డి అన్నారు.

# నేడు అన్నోజిగూడలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 21): కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో రూ.30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా నేడు ఉదయం 10:30 గంటలకు ప్రారంభం అవుతుందని సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీరామ మహా జప యజ్ఞనికి హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ సునీత రెడ్డి



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21): ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్‌లో నిర్వహించిన శ్రీరామ మహా జప యజ్ఞ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి. శ్రీరాముడి రామరాజ్యం పాలన ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

వికారాబాద్ మండలం కొటాలగూడా(లాల్సింగ్ తాండ) కు చెందిన సభావత్ శాంతి, హరినాయక్ మనవరాలు సభావత్ సహస్రా చౌహన్ మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రాఘవన్ నాయక్, రాములు నాయక్, రామచంద్రారెడ్డి, కిషన్ నాయక్, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఓటర్ నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించాలి

★ ఆర్డీవో విజయ కుమారి



ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డిఓ విజయకుమారి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21): ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా బూత్ స్థాయి అధికారులు పనిచేయాలని ఆర్డిఓ విజయ కుమారి అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని 135,142 బూతులలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఓటరు నమోదు, ఓటర్ ఐడి కార్డులో చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని బిఎల్ఓలకు సూచించారు. ఓటరుగా రెండుసార్లు నమోదు అయినట్లయితే వాటిని పరిశీలిం చాలని అదేవిధంగా 20 సంవత్సరాలు దాటిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకుంటున్నట్లు అయితే వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో తొలగింపులు, దిద్దుబాట్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆన్లైన్ లో ద్వారా వస్తున్న దరఖాస్తులపై కలెక్టర్ బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీధర్, ఆర్ఐ సీనప్ప, ఖాజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌కు ఉత్కృష్ట సేవా పథకం



అవినాష్ మహంతి అభినందిస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 21): చౌడాపూర్ వ ం డ ల ప రి ది లో ని వ ం రి క ల్ గ్రా వ ా ని కి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బాలయ్య ఉత్కృష్ట సేవా పథకం అవార్డును అందుకున్నారు. ఈయన 2000-2005 సంవత్సరం వరకు దోమ, 2005- 2011 వరకు పరిగి,2011-2012 శంకర్పల్లి, 2012 -2017 వికారాబాద్,2018 నుంచి సైబరాబాద్ మైలారదేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సెక్షన్ ఇంచార్జ్,కోర్టు విధులు,కేసుల విచారణలో సత్ప్రవర్తతో ఎలాంటి రిమార్క్ లేకుండా విధులు నిర్వర్తించారు.కోర్టు,పోక్సో కేసులనందు శిక్షలు పడ్డాయి. ఈయన గతంలో పోలీసు ఉన్నతాధికారులు సజ్జనర్ చేతుల మీదుగా 2020లో స్టీఫెన్ రవీంద్ర చేతుల మీదుగా 2023లో అవార్డులు అందుకున్నారు. తాజాగా అవినాష్ మహంతి చేతుల మీదుగా ఉత్కృష్ట సేవా పథకం అవార్డు అందుకున్నారు.



2020లో సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం.

# ఘట్‌కేసర్ మున్నూరు కాపు సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 21) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో ఘట్‌కేసర్ మండల మున్నూరు కాపు సంఘం 2024 సంవత్సర క్యాలెండర్‌ను సంఘం మండల అధ్యక్షుడు కటకం లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, తీన్మార్ మల్లన్న, డిల్లీ పబ్లిక్ స్కూల్స్ అధినేత కొమరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ కాపుల ఐక్యతతో కాపు సమాజిక వర్గం అభ్యునతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిళ్ళ శ్రీనివాస్, కొర్రెముల మాజీ సర్పంచ్ భైనగారి నాగరాజు, సత్తయ్య, మండల కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు అరుంధతి, ప్రధాన కార్యదర్శి బుర్ర రవికాంత్, క్యావర్గం సభ్యులు మాచర్ల వినోద్, అల్వాల వెంకటేష్, మాడిశెట్టి వెంకటేష్, గోగుల శ్రీనివాస్, రాజా ప్రకాష్, వేణు, శేషు, బండి సత్యనారాయణ, కుటారి సంతోష్, ఆరాల రాము, పగిలిమర్రి రాజు, గోవర్ధనగిరి, రామ్ కుమార్, సంఘం మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి – చామకూర మల్లారెడ్డి



పోస్టర్లు విడుదల చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 21) :
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచించారు. నగరంలో బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం పోచారం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో జరిగిన సన్నాహక సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ వెంటే ఉన్నారని, ఇప్పటి నుండే నాయకులు ఉత్సహంతో క్షేత్ర స్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ బాలేష్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదు వందల ఏళ్ల కల సాకారం

## దోమ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, మేజర్ న్యూసి (జనవరి 21)ః
అయోధ్యలోరామ మందిర పునర్నిర్మాణం ఐదు వందల ఏళ్ల కల సాకారంతో పాటూ బల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట ప్రతీ హిందూ బిడ్డకు గర్వ కారణం అని దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు. కె రాజిరెడ్డి పేర్కొన్నారు. దివ్యమైన భవ్యరామ మందిరంలో జరిగే రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట ఉత్సవంను పురస్కరించుకొని దోమ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా తాను తెప్పించిన కషాయపు తోరణాలు జెండాలు రామ భక్తులతో కలిసి యేర్పాటు చేయించారు. గ్రామంలో ప్రతీ ఇళ్లు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం సోమ వారం జరిగే దివ్యమైన బల రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాలు పంచుకొని టీవిల ద్వార వీక్షించి ఆలయాల ఏరియాలో ఏర్పాటు చేసే స్క్రీన్‌ల ద్వార వీక్షించి ప్రసాదాలు స్వీకరించాలని సర్పంచ్ కె. రాజిరెడ్డి కోరారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు లైన్‌లో నిలబడలే...

- 15 రోజుల నుండి గ్యాస్ కోసం పడిగాపులుకాస్తున్నాం..
- గ్యాస్ కోసం వందలాదిగా ఎదురు చూస్తున్న ప్రజలు



గ్యాస్ కోసం లైన్‌లో ఉన్న గ్రామస్తులు.

వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)ః గ్యాస్ కోసం వారం రోజులుగా తిరుగుతున్న గ్యాస్ దొరకడం లేదని గ్యాస్ వినియోగదారులు మండిపడుతున్నారు. ఎచ్‌పి గ్యాస్ అయిన అంబికా ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న వారు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు అంటున్నారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు లైన్‌లో నిలబడి గ్యాస్ కొనలేదని, కాగ్రెస్ వచ్చిన నెల రోజుల్లో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయ ని తెలిపారు. ప్రజలు ఇంకా గ్యాస్ గురించి మర్చిపోయి అటవీ నుంచి కట్టెలు తెచుకుంటామని విమర్శించారు. వికారాబాద్ కు అసలు ఎమ్మెల్యే ఉన్నాడా ఉంటే ఇన్ని రోజులుగా సమస్య ఉంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రెండు మూడు రోజుల్లో గ్యాస్ సమస్య పరిష్కరిస్తామని తెలిపిన అధికారులు దీనిపై మళ్ళీ ఎందుకు స్పందించడం లేదని అన్నారు. చెప్పులు లైన్ లో పెట్టె రోజులు కాంగ్రెస్ లో మాత్రమే సాధ్యమని ప్రజలు మండిపడుతున్నారు. ఈ విషయమై ఎచ్ పి అంబికా దేవి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సంగమేష్ ను వివరణ కోరగా.. ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడిన మాట వాస్తవమే అని, వారం రోజుల్లో గ్యాస్ సమస్య పరిష్కరిస్తామని, గ్యాస్‌ను నిలువల చోటా కొంచం ఇబ్బందులు తలెత్తాయని తెలిపారు.

# శ్రీ బాలాజీ స్వీట్ హౌస్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)ః వికారాబాద్ మున్సిపల్‌లోని కొత్తగడిలో శ్రీ బాలాజీ స్వీట్ హౌస్‌ను వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,నాయకులు అనంత్ రెడ్డి, ఉస్మాన్, జావీద్, అజ్గర్, శేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శ్రీరాముని అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21)ః కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేడు ఇంటిని శుభ్రపరచుకుని ఇంటి సభ్యులందరూ తలపై అక్షింతలు చల్లుకుని శ్రీరాముని యొక్క ఆశీస్సులు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు సర్పంచ్ చంద్రయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, శ్రీనివాస్, అంజిలయ్య, బాల్ రాజ్, వెంకటేష్, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో స్వచ్ తీర్థ్ అభియాన్ కార్యక్రమం

దేవాలయానీ శుభ్రం చేస్తున్న హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21)ః అయోధ్య భవ్య రామమందిర్ పునః ప్రతిష్ఠపాన కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు స్వచ్ఛ్ తీర్థ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని మైలమ్మ చెరువు హనుమాన్ దేవాలయం, శివాలయాన్ని శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజయ్య, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీనివాస్, వార్డు సభ్యులు కాటన్ పల్లి మహిపాల్, నాయకులు ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, సీనియర్ నాయకులు కర్ణయ్య, తిరుమలాపూర్ వెంకటయ్య, పర్సాపురం వెంకట్రాములు, పల్లె వెంకట్రాములు, మాలే చెన్నయ్య, పగిడ్యాల రాములు,డి. ఆంజనేయులు,నీరటి ఆంజనేయులు, గుడిసె అంజియ్య, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

★ కుల్కచర్ల తాసిల్దార్ మురళీధర్

ఓటర్ నమోదు పత్రాలను స్వీకరిస్తున్న తాసిల్దార్ మురళీధర్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (జనవరి 21)ః రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ మురళీధర్అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఓటర్ నమోదు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నమోదు చేస్తున్నామనిఓటర్ కార్డులో మార్పులు చేర్పులను చేసుకునేందుకు అవకాశం కల్పించింది ఓటర్‌గా నమోదు అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సూపరిడెంట్ సీనప్ప,ఆర్ఐ ఖాజా, పంచాయతీ కార్యదర్శి రవి,అంగన్వాడి టీచర్ పద్మమ్మ, బిఎల్ వెంకటయ్య, స్వరూప,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన

అవగహన కల్పిస్తున్న రైల్వే పోలీస్‌లు



తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 21)ః తాండూర్ రైల్వే స్టేషన్ పరిధిలో జి.అర్.పి వికారాబాద్ యస్. ఐ.కె. శంకరయ్య మరియు సిబ్బంది కలిసి ప్రజలు రైలు పట్టాలు దాటకుండా, రైలు వచ్చేటప్పుడు గేట్‌లో నుండి వాహనాలు దాటకుండా మరియు రైల్వే ప్రాపర్టీని ధ్వంసం చేయకుండా అవగాహన కల్పించారు.

## ఫిబ్రవరి 16న సమ్మె జయప్రదం చేయాలి - సిఐటియు




**మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 16న చేపట్టబోయే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలో సకల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మె లో సి ఐ టి యు, ఐ ఎన్ టి యు సి, ఏ ఐ టి యు సి, ఐ ఎఫ్ టి యు ,టి ఎన్ టి యు సి ,బి ఆర్ టి యు, తదితర కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు, రైతు కూలి సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నాయని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపైన ఈ సమ్మె జరగబోతుందని పేర్కొన్నారు.

## మతోన్మాద పోకడలను అడ్డుకోవాలి సిపిఎమ్ మండల కార్యదర్శి బాల్ రెడ్డి




**వీపనగండ్ల న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద వైఖరి పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలని సిపిఎమ్ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి అన్నారు.కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం వీపనగండ్లలోని అపార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా కార్మిక. కర్షకుల శ్రేయస్సు కోసం లెనిన్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. అదేస్ఫూర్తితో సిపిఎమ్ పార్టీ ప్రజల పక్షాన పనిచేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సామాన్యులకు అందేలా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు సిఎచ్ వెంకటయ్య. దయ్యపు మురళి. ఆశన్న. వెంకనగౌడ్. ఈశ్వర్. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సుకు తరలినతెలంగాణ టీజేఎస్ శ్రేణులు



**గద్వాల మేజర్ న్యూస్ :** తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సుకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి టీజేఎస్ శ్రేణులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ వాహనాలకు జెండా ఊపి ప్రారభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీల అమలు, కేంద్ర ప్రభుత్వ వివక్షత పై రాష్ట్ర సదస్సులో సుదీర్ఘంగా చర్చ ఉంటుందన్నారు. కృష్ణా జిల్లాలో న్యాయమైన వాటాఉద్యోగ విభజనలో తెలంగాణ వారిని సొంత రాష్ట్రానికి తెప్పించుట, పెండింగ్ లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థల ఆస్తులు తెలంగాణకి విభజించి ఇచ్చుట రాష్ట్రంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలని, తెలంగాణలో పెండింగ్ ఉన్న సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సు జనవరి 21మోక్షగుండం హైదరాబాద్ లోని విశ్వేశ్వరయ్య భవన్ లో ఉదయం 10 గంటలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన ప్రారంభమవుతున్నట్లు ఆయన తెలిపారు. నియంతను గద్దె దించిన తెలంగాణ ప్రజలకు జెజె లు తెలుపుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సు కుతెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున వివిధ వాహనాల్లోతరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ నాయకులు ఆర్ రామ్మోహన్, కో కన్వీనర్ వీరభద్రప్ప, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, నాయకులు మధు, రాజు, ఇస్మాయిల్ వివిధ మండల జిల్లా నాయకులు తదితర తరలి వెళ్లారు.

# అఖండ భారతావని కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర...

- కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు అధిక ప్రాధాన్యత...
- ఏడుగురు వజ్రాల లాంటి ఎమ్మెల్యేలు దొరకడం అదృష్టం...
- ప్రతి అసెంబ్లీ పరిధిలో మూడు రోజులు పాదయాత్ర...
- మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో వంశీ చందర్ రెడ్డి వెల్లడి...








**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** భారత్ జోడోయాత్ర పేరుతో అఖండ భారతావనిని ఒకటిగా చేసేందుకు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ర రెడ్డి అన్నారు. మక్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షణాల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన జరిగిన మక్తల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఆశీస్సులతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం నుంచి తాను పోటీ చేస్తున్నానని, సీఎం రేవంత్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తనకు రాజ్యసభ సీటు ఆఫర్ ఇచ్చినా ప్రజల మధ్యలో ఉండాలని కోరికతో వదులుకొని లోక్ సభకు పోటీ చేసేందుకే మద్దతు పలికాను అని తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలలో ఏడుగురు వజ్రాల లాంటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటం తన అదృష్టమని, ప్రతి అసెంబ్లీ పరిధిలో మూడు రోజులు పాదయాత్ర చేస్తున్నానని... చరిత్రలో పాదయాత్ర చేసిన ఎవరూ ఓడిపోలేదని గుర్తు చేశారు. మక్తల్ నియోజకవర్గం నుంచి పాదయాత్ర ప్రారంభించబోతున్నట్లు వంశీ చందర్ రెడ్డి సూచనప్రాయంగా వెల్లడించారు. పదేళ్ల అధికారంకు దూరమున్నా... కార్యకర్తలు ఎవరు పార్టీ విడిచి వెళ్లి పోలేదని అక్రమ కేసులు పెట్టినా... బెదిరించిన పార్టీని నమ్ముకుని ఉన్నారని.. అలాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం న్యాయం చేస్తామని గట్టి హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ వద్ద లాభంకు ఎలాంటి ఆస్కారం ఉండదని... కష్టపడిన వారికే నిజమైన ఫలితం దక్కుతుందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి లాంటివారికి త్వరలోనే ఉన్నతమైన స్థానం దక్కుతుందని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కష్టస్థానంలో ఉన్న రెండు లక్షలకు పైగా తనకు ఓట్లు వచ్చాయని... మక్తల్ నియోజకవర్గం నుంచి అప్పట్లోనే 32 వేల ఓట్లు పడడం ఆషామాషీ కాదన్నారు. రాబోయే ఎన్నికల్లో 50 శాతానికి పైగా కాంగ్రెస్ కు ఓట్లు వేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...** 2009 నుంచి వరుస ఎన్నికల్లో తనకు టికెట్ వస్తుందని ఆశించినా... ప్రతిసారి తనకు నిరాశ ఎదురయిందని... అయినా కూడా పట్టు విడవకుండా ఈసారి ప్రయత్నించి టికెట్ తెచ్చుకోవడం తోపాటు ఎమ్మెల్యేగా గెలవడం.. పూర్తిగా కార్యకర్తల కృషితో పాటు తనకు అండగా నిలిచిన నాయకులదేనని కొనియాడారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలోకి వస్తామని తనకు ఫోన్లు చేస్తున్నారని..అయితే అలాంటి వారిని ఎవరిని పార్టీలోకి తీసుకునే ఉద్దేశం తనకు లేదని వాకిటి శ్రీహరి కుండబద్దలు కొట్టారు. నూటికి నూరు శాతం ప్రతి గ్రామంలో తన కొండగా నిలిచిన కాంగ్రెస్ కార్యకర్తలకే తన సంపూర్ణ మద్దతు అని... వారి ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచందర్ రెడ్డి కి మక్తల్ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్లకు తగ్గకుండా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రతి బూత్ స్థాయిలో కష్టపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇతర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ... బిజెపి పార్టీ రామ మందిర నిర్మాణాన్ని రాజకీయ కోణంలో చూస్తోందని... ఎన్నికల్లో ఓట్లుగా మలుచుకునేందుకు ఆయుధంలా వాడుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు సైతం రాముడితోపాటు ప్రతి దేవుని విశ్వసిస్తామని, ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తామని... మతాన్ని రాజకీయంగా వాడుకోవడం కాంగ్రెస్ పార్టీకు అలవాటు లేదని అన్నారు. పేద ప్రజల కోసం 100 శాతం కష్టపడి వారికి లభించేందుకే రాహుల్ గాంధీతో పాటు అట్టడుగు స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తారని తెలిపారు. అందరం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి... వంశీ చంద్రారెడ్డి తో పాటు ఎమ్మెల్యేలు అందరికీ శాలువాలు కప్పి ఘనంగా అంతకుముందు ట్యాంక్బండ్ వద్ద నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలతో తరలివచ్చి పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఉపాధ్యాయ సంఘాలు, పంచాయతీ సెక్రటరీ లు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వంశీచందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్, బాలకృష్ణారెడ్డి, నాగరాజు గౌడ్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, గడ్డంపల్లి హనుమంతు, ప్రసన్న రెడ్డి, మక్తల్ మండలాధ్యక్షుడు గణేశ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఎ.రవి కుమార్, నూరుద్దీన్ ,కల్లూరి గోవర్ధన్, ఫయాజ్ , ఇతర మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ రుచులు కావాలంటే...

**హొటల్ క్రితుంగకు రండి - ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**







**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భోజన ప్రియులకు రాయలసీమ లాంటి రుచులు కావాలంటే జడ్చర్ల నియోజకవర్గంలోని రంగారెడ్డిగూడ గ్రామ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన జగవి క్రితుంగా రెస్టారెంట్ కు విచ్చేయండి అంటూ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్ రెడ్డిలతో కలిసి ఆయన జగవి క్రితుంగా రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ భోజన ప్రియులకు నచ్చే విధంగా ఆంధ్రా, రాయలసీమరుచులు ఈ రెస్టారెంట్లో ప్రత్యేకమని నూతన హంగులతో మన ప్రాంతంలో హొటల్ ఏర్పాటు కావడం అభినందనీయమని, హొటల్ యజమాని తాడి నరేంద్ర కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభినందించారు. ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా 21 బ్రాంచీలు కలిగిన ఈ జగవి క్రితుంగా రెస్టారెంట్ భోజన ప్రియుల నుంచి మంచి ఆదరణ పొందుతుందన్నారు. రెస్టారెంట్ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జగవి క్రితుంగా రెస్టారెంట్ యజమాని తాడి నరేందర్ రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.